క్లుప్తంగా

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ధ్యానం చేస్తున్న విద్యార్థులు

అరకులోయటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం యోగ, ధ్యానంపై అవగాహన కల్పించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా శిక్షకురాలు, ఎన్ఎస్ఎస్ పీఓ వై.విజయలక్ష్మి యోగా, ధ్యానం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, ధ్యానం వల్ల ఏకాగ్రత పెంపొందించుకోవచ్చని, ఒత్తిడిని అధిగమించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులతో ధ్యానం చేయించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు పి.నాగబాబు, ఎం.అనిత కుమారి, లెక్చరర్ బి.లచ్చన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీకి చర్యలు



ఎంపీడీవో, యాదగిరీశ్వరరావు

రాజవొమ్మంగి: మండల వ్యాప్తంగా జూలై ఒకటవ తేదీ నుంచి 6,533 మందికి పింఛన్లు పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో ఎల్.యాదగిరీశ్వరరావు బుధవారం తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నంబర్–43 వివరాలను విలేకరులకు అందజేశారు. వృద్ధాప్య ప్రజలు (ఓపీ) వితంతువులు, చేనేత, కల్లుగీత కార్మికులకు పెన్షన్ రూ.4,000లు ఇస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఏప్రిల్ నుంచి పెంచిన మూడు నెలల పింఛను బకాయి రూ. 3,000 లతో పాటు జూలై నెల పింఛను రూ.4,000 కలిపి మొత్తం రూ.7,000 అంజేయనున్నట్టు పేర్కొన్నారు. పింఛన్లు ఇళ్ల వద్దకే వెళ్లి ఇస్తామన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ



పేదలు, వితంతువులకు దుస్తులు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

హుకుంపేట: మండలంలోని గరుడాపల్లిలో బుధవారం ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐటీసీసి), బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం బైబిల్ కళాశాల లెక్చరర్ వేణు, ఏఐటీసిసి జిల్లా మహిళ అధ్యక్షురాలు పల్టాసింగి రాజమ్మ, సిబ్బంది చేతుల మీదుగా పేదలు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలో తమ సంస్థ అనేక సేవ కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు కూడా నిర్వహిన్నట్టు చెప్పారు. పాడేరు, అరుకులోయ కళాశాల ప్రిన్సిపాళ్లు రాంబాబు, చిన్నిబాబు, కరుణాకర్, దైవసేవకులు అర్జున్, నగేష్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో దోమల మందు పిచికారీ



లబ్బూరు పాఠశాలలో దోమల మందు పిచికారీ చేయిస్తున్న సిబ్బంది

ముంచంగిపుట్టు: మండలంలోని జోలాపుట్టు పంచాయతీ లబ్బూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో బుధవారం మండల మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మలేరియా దోమల మందు పిచికారీని చేయించారు. పాఠశాలలో తరగతి గదులు, వసతి గదులు, వంటశాలలో లోపల, బయట దోమల మందుని పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా లబ్బూరు వైద్యాధికారి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు దోమల బెడద లేకుండా ముందస్తు చర్యలో భాగంగా మందు పిచికారీ చేయిస్తున్నామన్నారు. విద్యార్థులు పాఠశాల ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హెచ్ఎం భాస్కరరావు, హెల్త్ అసిస్టెంట్ ప్రదీప్, భీమారాజు తదితరులు పాల్గొన్నారు.

సికిల్‌సెల్ అనీమియాపై అప్రమత్తం

- గ్రామాల్లో అవగాహన ర్యాలీలు
- వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం



గంగవరం సెంటర్‌లో మానవహారం నిర్వహిస్తున్న బాలికలు

అరకులోయ రూరల్: ప్రపంచ సికిల్‌సెల్ అనీమియా డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బుధవారం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. భారీగా ర్యాలీలు, మానవహారాలు చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రక్తహీనత వల్ల కలిగే సికెల్‌సెల్ అనీమియా వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా వైద్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు మాట్లాడుతూ అవగాహనతోనే సికిల్‌సెల్ అనీమియా నియంత్రణ సాధ్యమన్నారు.పరీక్షలు ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చునని, అప్రమత్తంగా ఉండాలని గిరిజనులను సూచించారు. శరీరంలో ఎర్రరక్త కణాలు రక్తకణాశనం మూలంగా రక్తహీనత ఏర్పడుతుందని, దీనినే సికిల్‌సెల్ అనీమియా అంటారని చెప్పారు. అవగాహన రాహిత్యం వల్ల చాలా మంది పరీక్షలు చేయించకోకపోవడంతో వ్యాధిని గుర్తించలేకపోతున్నామన్నారు. రక్తహీనత, కళ్లు పసుపు రంగులో మారటం,తీవ్రమైన ఒళ్ళునొప్పులు,కీల నొప్పులు, శ్వాసతీసుకోవడం ఇబ్బంది,అలసట తరుచుగా రావటం వంటి లక్షణాలు ఉన్నవారు తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సికెల్‌సెల్ ఎనిమియాను అరికడదాం.. రక్తహీనత నుంచి కాపాడుదాం అంటూ నినాదాలు చేశారు..

మండల కేంద్రంలోని నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎంపీడీవో వెంకటేష్, ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, డాక్టర్ కమలకుమారి, సీడీపీవో సారధి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, ఎంపీడీవో నగేష్, వైద్యాధికారి జ్ఞానేశ్వరీ, ఏవో లక్ష్మీనారయణ తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ(అరకులోయటౌన్): అరకు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కుమార్ రత్న, జెడ్పీటీసీ సభ్యురాలు చటారి జానకమ్మ, సర్పంచ్ గుగ్గుడు శారద, పంచాయతీ కార్యదర్శి వల్లీభాయ్, వైద్య సిబ్బంది చిన్నయ్య పడాల్, జానకమ్మ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరావు, వైద్యాధికారి డాక్టర్ గాయత్రి, సీడీపీవో బాలచంద్రమణి దేవి, డీటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్, తహసీల్దార్ రఫిజాన్, సర్పంచ్ సుభాష్‌చంద్ర, వైద్యాధికారులు గీతాంజలి, సంతోష్, ధరణి, శిరిష, శ్యాంప్రసాద్, ఈవోపీఆర్‌డివో చిన్నాన్న తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి రూరల్/ గూడెంకొత్తవీధి: చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల్లో జరిగిన అవగాహన కార్యక్రమాల్లో చింతపల్లి జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, జీకే వీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, చింతపల్లి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, కో–అప్షన్ సభ్యుడు నాజర్‌వలీ, వైద్యులు కె.సౌమ్య, రాజారవీంద్ర, పి.కోమలి, పృధ్వీషా, సంతోష్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, ఎల్‌టీ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఆర్ లోహిత్ జయసాగర్, తహసీల్దార్ గోపాల్‌కృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు మత్స్యరాస విజయకుమారి, సర్పంచ్ కిముడు రాంబాబు, వైద్యాధికారులు డాక్టర్ శశికాంత్, రవిచంద్రశేఖర్, హెచ్‌వీ రత్నం, సీడీపీవో సువర్ణమ్మ, ఎంపీహెచ్‌ఈవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సునీల్‌కుమార్, రాజీవ్, శ్రీనివాస్‌దొర, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏపీఎం రాయిభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో బాపన్నదొర, వైద్యాధికారులు దినేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, వైద్యాధికారులు సుష్మా, నాగార్జున, ఎస్‌యూఓ ప్రసాద్, ఎంపీహెచ్‌ఈవో లక్ష్మణరావు, ఎంటీఎస్ సోమరాజు రెడ్డి, ఏపీఎం ఆదినారాయణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో బి.శ్రీనివాసులు, వైద్యాధికారి భావన, వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, ఎంఈవో–2 మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో డాక్టర్ శిరీషా, ఎంపీడీవో వీర కిషోర్, ఈవోపీఆర్డీ విజయ, పరిపాలనాధికారి జయంతి, ఏబీపీ మనస్విని, హెచ్‌ఎంలు కుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైద్యులు ప్రత్యూష్, దేవినాగ్, శ్రీదేవి, సర్పంచ్ శివ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.




రాజవొమ్మంగి, గౌరిదేవిపేటలో అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది



పెదబయలులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



హుకుంపేటలోని ర్యాలీలో ఎంపీడీవో వెంకటరావు, డాక్టర్ గాయత్రి, సీడీపీవో బాలచంద్రమణి దేవి తదితరులు



చింతపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది



జి.మాడుగులలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది



పెదవలసలో సికిల్‌సెల్ అనీమియా స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్న వైద్యులు



ముంచంగిపుట్టులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది



చవిటిదిబ్బలులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



గంగవరంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ భావన, ఎంపీడీవో శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ గంగాదేవి తదితరులు



మారేడుమిల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, వైద్యసిబ్బంది, విద్యార్థులు



అరకులోయలో ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, అధికారులు



అనంతగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



అరకు గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది



కూనవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

సికిల్‌సెల్ అనీమియా వ్యాధి నిర్మూలనకు చర్యలు

పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్



ముంచంగిపుట్టు సీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న పీవో అభిషేక్

పెదబయలు: గిరిజన ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా వ్యాధి నిర్మూలనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్టు పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ అన్నారు. ప్రపంచ సికిల్‌సెల్ ఎనీమియా డే సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలను పీవో సందర్శించారు. విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలను పరిశీలించారు. సికల్‌సెల్ ఎనీమియా లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎంపీడీవో విగ్గిన్స్, వైస్ ఎంపీపీ రాజుబాబు, ప్రిన్సిపాల్ కేశవరావు, వైద్యాధికారి అఖిల్, ప్రత్యేకాధికారి డాక్టర్ జ్ఞానేంద్ర, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను బుధవారం ఐటీడీఏ పీవో అభిషేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెకిల్‌సెల్ అనీమియా స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షలకు వచ్చిన వారికి సెకిల్ సెల్ ఎనీమియా వల్ల కలిగే నష్టాలను వివరించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం రోగులతో మాట్లాడి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లేబ్‌ను తనిఖీ చేశారు. మలేరియా, టైఫాయిడ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, రోగులకు అందుబాటులో వైద్యాధికారులు, సిబ్బంది ఉండాలన్నారు. 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 20వేల సెకిల్‌సెల్ అనీమియా కిట్లు పంపిణీ చేశామన్నారు. గత ఎనిమిది నెలల్లో ఒక లక్ష 76వేల మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. ముంచంగిపుట్టులో 16 మందికి పరీక్షలు చేయగా మూడు పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్టు పీవో అభిషేక్ చెప్పారు. వైద్యాధికారులు గీతాంజలి, సంతోష్, ధరణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో బాపన్నదొర, పక్కన ఏపీవోలు సాయిబాబా, స్వామి

వై.రామవరం: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏపీవోలు సాయిబాబా, స్వామి అధ్యక్షతన ఎంపీడీవో కె.బాపన్నదొర ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కె.బాపన్నదొర మాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న హార్టీకల్చర్, ఉపాధి పనులను వేగవంతం చేయాలన్నారు. మండలంలో 295 మంది రైతులకు సంబంధించిన 355 ఎకరాల్లో నాటేందుకు జాఫ్రాలు, జీడిమామిడి, మామిడి, ఆయిల్‌పామ్ మొక్కలు నూరుశాతం సబ్సిడీపై మంజూరైనట్టు తెలిపారు. వాటిని నాటేందుకు ఈ నెలాఖరుకు రైతులతో గోతులు తీయించాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. వచ్చేనెల మొదటి వారంలో మొక్కలు రానున్నట్టు చెప్పారు. మండలంలో ఉపాధి పనుల నిర్వహణకు రోజుకు ఆరు వేలు మంది లక్ష్యం కాగా, 3వేలు మంది మాత్రమే పనిచేస్తున్నారన్నారు. సిబ్బంది స్పందించి లక్ష్యం చేరేలా పని చేయాలని ఆదేశించారు. ఉపాధి పనుల నిర్వహణ, కూలీ చెల్లింపులు తదితర అంశాలపై సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. జేఈలు, టీఏలు, ఎఫ్ ఏలు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలు అందించాలి



తహసీల్దార్ రామకృష్ణ

చింతపల్లిరూరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈనెల 20 రెవెన్యూ దినోత్సవంగా ప్రకటించిందని, ఈ మేరకు రెవెన్యూ సేవలను గిరిజనులకు మరింత చేరువ చేసేలా ప్రతి ఒక్క రెవెన్యూ సిబ్బంది కృషి చేయాలని తహసీల్దార్ టి.రామకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం జరగనున్న రెవెన్యూ దినోత్సవ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు



హెక్టగుడలో బోరు పనులు ప్రాంభిస్తున్న ఎంపీటీసీ సభ్య శత్రుఘ్ను రామచందర్



ఎటపాకలో పైపులైన్ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజులు

అరకులోయ రూరల్: మండలంలో కొత్తభల్లుగుడ పంచాయతీ హెక్టగుడ గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ1.50 లక్షలతో తాగునీటి బోరు పనులను వైస్ ఎంపీపీ రామన్న, ఎంపీటీసీ సభ్యుడు శత్రుఘ్ను, రామచందర్, వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటి బోరు అందుబాటులో రానుండడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నరసింహమూర్తి, రామ్మూర్తి, పూర్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: టీపీవీడు గ్రామ పంచాయతీలో నాలుగు బజారులకు తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైన్ పనులను బుధవారం సర్పంచ్ మోసం రాజులు ప్రారంభించారు. గత కొంతకాలంగా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు సమస్యను ఎమ్మెల్యే శిరీష దృష్టికి తీసుకెళ్లగా, ఆమె ఆదేశాలతో పైపులైన్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. టీడీపీ నాయకులు వి.చందు, బి.మల్లేశ్వరరావు, పి.వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ ఉషారాణి, పక్కన జెడ్పీటీసీ సభ్యురాలు రోషిణి తదితరులు

అరకులోయ రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రంజపల్లి ఉషారాణి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వివిధ అభివృద్ధి పనులకు సభ్యులు చేసిన తీర్మానంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉషారాణి మాట్లాడుతూ మండలంలోని పరిధిలోని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరంగా పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు అధికారులు చొరవ తీసుకుని వేగవంతంగా పెండింగ్ పనులు పూర్తి చేసి కొత్త పనులు ప్రారంభించాలన్నారు.మండలంలోని అభివృద్ధి పనుల్లో జాప్యంపై వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, పలువురు సభ్యులు అధికాలను నిలదీశారు. ఇప్పటికే పలుమార్లు సభ్యుల తీర్మాణం చేసిన పనులకు ఆయ శాఖల అధికారులు నిర్లక్ష్యంతో సక్రమంగా జరగలేదని వారు మండిపడ్డారు. ఇకపై అధికారులు పనుల ప్రగతిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, ఎంపీడీవో వెంకటేష్, ఎంఈవో మోహన్, సీడీపీవో సారధి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



పంపిణీ చేసిన పుస్తకాలతో విద్యార్థులు

కొయ్యూరు: మండలంలోని శరభన్నపాలెం యూపీ పాఠశాలలో బుధవారం ఎంపీటీసీ సభ్యుడు లోకుల సోమాగాంధీ, సర్పంచ్ కిముడు సత్యనారాయణ తదితరులు విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యతోనే దేనినైనా సాధించవచ్చని సూచించారు. హెచ్ఎం లోకుల వెంకటకుమారి, గొడ్డేటి మహేష్, మాజీ సర్పంచ్ నారాయణమూర్తి, ఉప సర్పంచ్ త్రిమూర్తి, స్థానికుడు ఎర్రేసు తదితరులు పాల్గొన్నారు

విత్తనాల పంపిణీ ప్రారంభం



రైతులకు విత్తనాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

చింతూరు: మండలంలోని స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ సవలం అమల బుధవారం ప్రారంభించారు. రైతులకు 90 శాతం సబ్సిడీపై వరి విత్తనాలు సరఫరా చేయనున్నట్టు వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రంలో ఎంటీయూ–1121 రకం 2,383 క్వింటాళ్లు, బీపీటీ–5204 రకం 22.5 క్వింటాళ్లు, ఆర్‌జీఎల్–2537 రకం 42.5 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నట్టు చెప్పారు. వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, సర్పంచ్ కారం కన్నారావు, టీడీపీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తులు



కేజీబీవీ ప్రిన్సిపాల్ కె.వి.వి.లక్ష్మి

వై.రామవరం: మండలంలోని తోటకూరపాలెం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.వి.వి.లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 6వ తరగతిలో–25 సీట్లు, 7వ తరగతిలో– 20, 8వ తరగతిలో–10 , 9వ తరగతిలో–10, ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం సిఈసీ గ్రూపులో–20 సీట్లు ఖాళీగా ఉన్నట్టు పేర్కొన్నారు.ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కేజీబీవీలో ఈ ఏడాది 10వ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత నమోదైనట్టు తెలిపారు. అన్ని సబ్జెక్టులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9490845067 కు సంప్రదించాలని ఆమె కోరారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో 94 శాతం ఉత్తీర్ణత

రాజవొమ్మంగి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని టెన్ ప్లస్ ఉమన్స్ కళాశాలలో ఇటీవల జరిగిన ద్వితీయ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో విద్యార్థులు 94శాతం ఉత్తీర్ణత సాధించినట్టు హెచ్ఎం గోపాలకృష్ణ తెలిపారు. ఈ కళాశాలలో 16 మంది పరీక్షలకు హాజరు కాగా 15 మంది ఉత్తీర్ణులయ్యారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల 77 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఇక్కడ 18 మంది పరీక్షలు రాయగా 14మంది పాస్ అయినట్టు ప్రిన్సిపాల్ సలోమి చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 90 మంది పరీక్ష రాయగా 76 మంది ఉత్తీర్ణులైనట్టు ప్రిన్సిపాల్ ఆర్. శిరీష తెలిపారు.

21న సంత ఆశీల వసూళ్లకు వేలంపాట

పెదబయలు: మండలంలోని సీతగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని వారపు సంత ఆశీలు వేలంపాట ఈనెల 21న నిర్వహించనున్నట్టు పంచాయతీ కార్యదర్శి కాశీబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు వేలంపాట జరగనున్నట్టు పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనదలిచే వారు రూ.2వేల డిపాజిట్ చెల్లించాలని సూచించారు. వేలంపాట దక్కించుకున్న వారు 1/3 వంతు సొమ్ము గ్రామ పంచాయతీకి చెల్లించి రశీదు పొందాలని, మిగిలిన వంతు ఫిబ్రవరి నెలలోగా చెల్లించాలని, గడువు ఈనెల 22 నుంచి మార్చి 31, 2025 ఉంటుందని తెలిపారు.